తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
06 ఆగస్టు 2024
సంపుటి : 02
సంచిక : 62
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా
# ఆనంద్ మహీంద్రా



- స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్య శిక్షణ
- హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతాం
- ప్రవాసాంధ్రులతో ముఖాముఖిలో సిఎం రేవంత్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడుల వేటలో భాగంగా ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి.. న్యూజెర్సీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. స్కిల్

-మిగతా 2 లో





## డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

- ముగ్గురు విద్యార్థుల దుర్మరణం ఘటనపై విచారణ
- కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

తరంగాలు-న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ

-మిగతా 2 లో



## పరిశ్రమలు పెట్టే యువతకు
## అన్ని విధాల సాయం

- మధిర ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన
- వ్యవసాయంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

తరంగాలు-ఖమ్మం,

యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొస్తే రుణాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని ఎండపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మధిరలో ఏర్పాటవుతున్న ఇండస్ట్రియల్ పార్కు రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలనూ ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మధిర పట్టణ విస్తరణకు

-మిగతా 2 లో

## సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు



### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,

జమ్మూ కశ్మీర్‌లో సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు

-మిగతా 2 లో

# తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు



- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత అనివార్యం
- న్యాయకోవిదులతో బిఆర్ఎస్ బృందం భేటీ
- ప్రకటన విడుదల చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

తరంగాలు-న్యూఢిల్లీ,

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఇవ్వాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

-మిగతా 2 లో



## రాష్ట్ర వ్యాప్తంగా ముగిసిన డీఎస్‌సీ పరీక్షలు

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్‌సీ పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి. గత నెల 18న ప్రారంభం అయిన డీఎస్‌సీ పరీక్షలు ముగిశాయి. మొత్తం 11,062 టీచర్ పోస్టుల భర్తీకి విద్యా శాఖ డీఎస్‌సీ నిర్వహించింది. ఈ నెలాఖరులో ఫలితాలు విడుదల చేసే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ప్రాథమిక కీని విడుదల చేసి అభ్యంతరాలను

-మిగతా 2 లో

# బంగ్లా పరిణామాలతో
# భారత్ అప్రమత్తం



- సరిహద్దుల్లో బలగాల మోహరింపు
- ఢాకాకు విమాన, రైలు సర్వీసుల నిలిపివేత
- హసీనా ఇంటిని దోచేసని ఆందోళనకారులు

తరంగాలు-ఢాకా,

బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ ఆందోళన పతాక స్థాయికి చేరుకోవడం, ప్రధాని షేక్ హసీనా అధికార నివాసంపై ఉవ్వెత్తున ఆందోళనకారులు దాడి చేయడం, దీనికి కొద్ది క్షణాలకు ముందే ఆమె తన పదవికి రాజీనామా చేసి సి-130 ఆర్మీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో దేశం విడిచిపెట్టడం వంటి పరిణామాలు శరవేగంగా చోటుచేసుకున్న క్రమంలో ఆర్మీ చీఫ్ వాకరుజ్జమాన్ దేశంలో

-మిగతా 2 లో



## పోరాడి ఓడిన భారత స్టార్ లక్ష్యసేన్

### ఆక్సెల్సెన్ చేతిలో ఓటమితో ఫైనల్స్ ఆశలు గల్లంతు

ప్యారిస్,

పారిస్ ఒలింపిక్స్‌లో భారత బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్యసేన్ నిరాశపర్చాడు. పతకం ఆశలను వమ్ము చేశాడు. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో విభాగంలో సెమీఫైనల్స్‌లో ప్రపంచ నెంబర్ 2 ర్యాంకర్ విక్టర్ ఆక్సెల్సెన్ చేతిలో ఓటమితో ఫైనల్స్ ఆశలు చేజార్చుకున్న లక్ష్యసేన్.. కాంస్య పతకం కోసం సోమవారం

-మిగతా 2 లో



## కవిత రెగ్యులర్ బెయిల్ విచారణ

### 7కు వాయిదా వేసిన రౌస్ అవెన్యూ కోర్టు

తరంగాలు-న్యూఢిల్లీ,

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కన పెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది.

-మిగతా 2 లో

# స్కిల్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

(మొదటి తరువాయి)

వర్సిటీ చైర్మన్‌గా ఆయన రెండు మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం గత వారం శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. 17 రకాల కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఇకపోతే హైదరాబాద్‌ను ప్రపంచం లోనే అగ్రగామి నగరంగా నిలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుందని అన్నారు. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..'అని అన్నారు. ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగిందని, గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారనని, వచ్చినా నిలబడదని అన్నారని సీఎం చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేనిపోని అపోహలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వాళ్లకు ఇప్పటికే బుద్ధి చెప్పామని, అబద్దాల కోరుల మాటలు తప్పని నిరూపిద్దామని , హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా నిలుపుదామని సీఎం పిలుపునిచ్చారు. ప్రవాసులు తమ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని, ఇకపై తెలంగాణకు సేవలు అందించాలని కోరారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను తీర్చిదిద్దనున్నామని అన్నారు. ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి' అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్‌లు, హెల్త్‌కేర్, అర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# పరిశ్రమలు పెట్టే యువతకు అన్ని విధాల సాయం

(మొదటి తరువాయి)

కావాల్సిన బైపాస్ రోడ్లు నిర్మిస్తాం. ఇండస్ట్రియల్ పార్కుకు రూ. 44కోట్లు కేటాయించాం. విద్య, వ్యవసాయక, పారిశ్రామిక కేంద్రంగా మధిరను నిలుపుతాం. వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధిచేసుకొని సమగ్రాభివృద్ధి సాధించాలి. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్లితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహమిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తే రుణాలు ఇప్పిస్తాని.. అందుకు తగ్గ వసతులు కల్పిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ డబ్బులు ఎక్కడ పెట్టుబడి పెట్టాలనే ఆలోచన వారికి ఉండదని.. అందుకే ప్రభుత్వమే పరిశ్రమలు, వ్యాపారానికి సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ వసతులు కల్పించి పారిశ్రామిక రంగంలో వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి మధిర నియోజకవర్గంలో పునాది పడిందన్నారు. ఎప్పుడూ వ్యవసాయం అని ఒకే రంగంపై ఆధారపడితే క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ఇబ్బందులు పడతామని... వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధి చేసుకొని సమగ్ర అభివృద్ధి సాధిస్తే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో బాగా చదువుకున్న వారు ఉన్నారని.. అందరికీ ఉద్యోగాలు రావని.. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్ళితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇదే దేశ భవిష్యత్తుకు మంచిదని తెలిపారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు సమాజంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు మరింత ముందుకు వెళ్లేందుకు బ్యాంకుల నుంచి సకాలంలో రుణాలు ఇప్పించి వ్యాపారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మధిరలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం దశాబ్దాల కల అన్నారు. 55 ఎకరాల్లో నిర్మించనున్న పార్కుకు 44 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. మధిర పార్కు పనులకు వెంటనే టెండం

# తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశం అయింది. త్వరలోనే సుప్రీంకోర్టులో పార్టీ తరఫున కేసు వేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కోర్టు తీర్పు ద్వారా నెల రోజుల్లోనే ఫిరాయింపు నేతల అనర్హత అంశంలో స్పష్టత వస్తుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారని, తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవని...పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. మరోవైపు ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్‌కు సంబంధించి ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు పార్టీ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘకాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ÷ుప్రీంకోర్టు తీర్పులతోపాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగాన్ని నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యే ల పైన అర్హత వేటు అంశం తేలిపోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని... పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపుల పైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు

## కవిత రెగ్యులర్ బెయిల్ విచారణ

(మొదటి తరువాయి)

ఆగస్టు-7 కు తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్లు జడ్జ్ కావేరి భవేజా స్పష్టం చేశారు. సీనియర్ అడ్వకేట్ అందుబాటులో లేకపోవడంతో కేసును మరో రోజుకు వాయిదా వేయాలని కోరిన కవిత తరపు లాయర్ కోర్టును కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను జడ్జ్ కావేరీ భవేజా వాయిదా వేశారు. అయితే రౌస్ అవెన్యూ కోర్టులో ఎల్లుండి ఏం జరుగుతుందో ఏమో అని బీఆర్ఎస్‌లో టెన్షన్ పెరిగిపోయింది. కాగా.. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేయగా అక్కడా నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే ట్రయల్ కోర్టులోనే మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జులై- 22న విచారించిన ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా కేసును సోమవారానికి(ఆగస్టు-05) వాయిదా వేశారు. దీనిపై ఎలాంటి నిర్ణయం వెలువడుతుందనేది ఆసక్తికరంగా మారిన ఈ పరిస్థితుల్లో మరోసారి విచారణ వాయిదా పడింది. ఇదిలా ఉంటే.. తిహార్ జైలులో ఉన్న కవితను ఆమె సోదరుడు, మాజీ మంత్రులు కల్వకుంట్ల కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావు ఇవాళ కలిసే అవకాశం ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

## పోరాడి ఓడిన భారత స్టార్ లక్ష్యసేన్

(మొదటి తరువాయి)

జరిగిన మ్యాచ్‌లోనూ ఓటమి చెందాడు. తొలి సెట్‌ను తేలికగా గెలుచుకున్న లక్ష్యసేన్ రెండు, మూడు సెట్లను వరుసగా చేజార్చుకున్నాడు. గాయంతో ఇబ్బంది పడటంతో వరస రెండు సెట్లలో ఓటమి చవిచూశాడు. కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో మలేషియాకు చెందిన లీ జీ జియా లక్ష్యసేన్‌పై విజయం సాధించాడు. 14-21, 21-16, 21-11 తేడాతో వరుసగా రెండు సెట్లను గెలుచుకుని మలేషియా ఆటగాడే కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ విభాగంలో భారత్‌కు నిరాశ మిగిలింది. కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నెంబర్ 7 క్రీడాకారుడు లీ జీ జియా ప్రపంచ నెంబర్ 19 క్రీడాకారుడు లక్ష్యసేన్‌పై విజయం సాధించాడు. మొదటి సెట్‌లో అధిక్యాన్ని కనబర్చిన లక్ష్యసేన్.. రెండు, మూడు సెట్లలో వెనుకబడ్డాడు. దీంతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో తొలి పతకం సాధించిన భారత ఆటగాడుగా లక్ష్యసేన్ చరిత్ర సృష్టిస్తాడని అంతా ఆశించారు. తొలిసెట్‌లో అద్భుత విజయం సాధించడంతో భారత్‌కు పతకం గ్యారంటీ అనుకున్నారు. కానీ చేతి గాయం కారణంగా లక్ష్యసేన్ పతకం లేకుండానే ఒలింపిక్స్ నుంచి వెనుదిరగాల్సి వచ్చింది.. ఇప్పటివరకు ఒలింపిక్స్ బ్యాడ్మింటన్‌లో భారత్ మూడు పతకాలు గెలవగా.. మహిళల విభాగంలోనే ఈ మూడు పతకాలు సాధించింది. తొలిసారి పురుషుల సింగిల్స్‌లో భారత్ పతకం సాధించింది. 2012 ఒలింపిక్స్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో సైనా నెహ్వాల్ కాంస్య పతకం గెలవగా.. 2016 ఒలింపిక్స్‌లో పీవీ సింధు మహిళల సింగిల్స్‌లో రజతం, 2020 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించింది. పారిస్ ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ విభాగంలో పతకాన్ని సాధించకపోయినా లక్ష్యసేన్ పతకం కోసం చివరి వరకు శ్రమించాడు.

## డెత్ సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

(మొదటి తరువాయి)

చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడింది. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో దిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది' అంటూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా.. సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు
వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అధికారుల తీరును దిల్లీ హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలు చేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారితీస్తుందని పేర్కొంది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేసింది. ఈ క్రమంలోనే ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది.

## సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు

(మొదటి తరువాయి)

బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఐదేళ్ల కిందట ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిందన్నారు. దాంతో జమ్మూ కశ్మీర్‌లో పాక్, గూఢచార సంస్థ, ఐఎస్‌ఐ కార్యకలాపాలు చాలా వరకు అరికట్టగలిగామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డిని బీజేపీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదో వార్షికోత్సవం సందర్భంగా జమ్మూలోని బానా సింగ్ స్టేడియంలో పార్టీ నిర్వహించిన 'ఏకాత్మ మహోత్సవ్' పాల్గొని, ఆయన ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తూ.. సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఆర్టికల్ 370ని రద్దు చేసి, బీజేపీని పొడిగిస్తూ వచ్చిన మార్పులను చూసి ప్రజలు బీజేపీని పూర్తి మెజారిటీతో అధికారంలోకి తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన సెప్టెంబర్ 30 గడువులోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను సమీక్షించేందుకు ఈసీ బృందం ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకూ జమ్మూకశ్మీర్‌లో పర్యటించబోతున్నది. ఱ

## రాష్ట్ర వ్యాప్తంగా ముగిసిన డీఎస్సీ పరీక్షలు

(మొదటి తరువాయి)

స్వీకరించి తదుపర్గి ÷నైల్ కీని ఖరారు చేయాలని నిర్ణయించారు. అనంతరం.. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల చేస్తారు. 11,062 టీచర్ పోస్టులకు గానూ 2.79 లక్షల దరఖాస్తులు అందాయని విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. ఈసారి డీఎస్?సీ పరీక్షలు ఆన్?లైన్ విధానంలో జరిగాయి. మొత్తం 13 రోజుల పాటు పరీక్షలు జరిగాయి. జులై 18న స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం, పీఈటీ, భౌతిక శాస్త్రం పరీక్షలతో మొదలై ఆగస్ట్ 5న లాంగ్వేజ్ పండిట్ (హిందీ) పరీక్షతో డీఎస్ సీ పరీక్షలు ముగిశాయి.

## బంగ్లా పరిణామాలతో భారత్ అప్రమత్తం

(మొదటి తరువాయి)

సైనికపాలన ప్రకటించారు. విపక్ష పార్టీలతో సంప్రదించి దేశంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మరి కాసేపట్లోనే అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్‌ను కలుసుకోనట్లు తెలిపారు. ప్రజలంతా హింసకు దూరంగా ఉండాలని టీవీలో దేశ ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా జూన్ 23న వాకరుజ్జమాన్ (58) బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ల పాటు పదవీకాలంలో ఉంటారు. ఢంకాలో 1966లో ఆయన జన్మించారు. జనరల్ మహమ్మద్ ముస్తఫిజుర్ రెహ్మాన్ కుమార్తెను వివాహమాడారు. ముస్తఫిజుర్ రెహ్మాన్ 1997 నుంచి 2000 వరకూ ఆర్మీ చీఫ్‌గా పనిచేశారు. వాకరుజ్జమాన్ డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్ డిగ్రీ చేశారు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ బంగ్లాదేశ్ పూర్వవిద్యార్థి కూడా. లండన్ కింగ్స్ కాలేజీ డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఏ చేశారు. దేశ ఆర్మీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టానికి ముందు ఆరు నెలలు చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా పనిచేశారు. మూడు దశాబ్దాల కెరీర్‌లో ఆయన షేక్ హసీనాతో సన్నిహితంగా పనిచేశారు. పీఎంఓ కింద పనిచేసే ఆర్మ్డ్ ఫోర్సెస్ డివిజన్‌కు ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్‌గా కూడా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్ లో తీవ్ర అల్లర్లకు కారణమైంది. ఇప్పటికే ఆ దేశంలో వందల సంఖ్యలో నిరసనకారులు మృతి చెందారు. ఆదివారం ఒక్క రోజే పోలీసులు జరిపిన కాల్పుల్లో 100 మంది నిరసనకారులు చనిపోయారు. దీంతో ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి. షేక్ హసీనా రాజీనామా చేయాలని నిరసనకారులు పిలుపునిచ్చారు. దేశం అట్టుడుకుతున్న వేళ.. సోమవారం మధ్యాహ్నం ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా సమర్పించారు. అనంతరం రక్షణ నిమిత్తం ఆమె సీ-130 మిలటరీ విమానంలో భారత్‌కి పయనమయ్యారు. ఇకపోతే బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. ప్రధాన మంత్రి అధికారిక నివాసంలో భారీ దోపిడీ జరిగింది. గత నెల రోజులుగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న అల్లర్ల వేళ ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం విడిచి భారత్‌కు పారిపోయిన సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది నిరసన కారులు ప్రధాని ఇంటిని ముట్టడించారు. ప్రధాన ద్వారం గేట్లు దూకి వందల మంది ప్రధాని నివాసపు కాంపౌండ్ లోకి ప్రవేశించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ఇంట్లోకి చొరబడి లోపల మొత్తం లూటీ చేశారు.

# అమెరికాకు మీరే ఆయువుపట్టు

-ఇక తెలంగాణకు రండి.. పెట్టుబడి పెట్టండి
-అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకొండి
-న్యూజెర్సీలో ప్రవాసులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**తరంగాలు హైదారాబాద్/ హన్మకొండ ప్రతినిధి**
రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..' అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు. గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హెూదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. భవిష్యత్తు ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే తమ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తామని చెప్పారు. 'ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది.. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా అది ఉండనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేని పోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం...' అని సీఎం ప్రకటించారు. మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలని స్వాగతించారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలు?R81 ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలని ప్రవాసులకు సీఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను అందరూ ప్రశంసించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు, నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి అన్నారు. సాఫ్ట్వేర్, ఫార్మా,వ్యాక్సిన్‌లు,హెల్త్‌కేర్, అర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# అడవిదేవులపల్లిలో "స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం"



**తరంగాలు/ అడవిదేవులపల్లి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా 5 వ తేదీ నుండి 9వ వరకు స్వచ్ఛదనం పచ్ఛదనం చేపట్టిన కార్యక్రమములో భాగంగా సోమవారం అడవి దేవులపల్లి మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిదులు, మహిళ సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు, స్థాయి సంఘాల వారితో సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చేవిధంగా తగు అంశములు చర్చించి తదుపరి షెడ్యుల్ ప్రకారం 2కే రన్ చేపట్టడం నిర్వహించడ జరిగింది. ఈ ఈ సందర్భంగా అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సమావేశం ఏర్పాటు చేసిన తర్వాత జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చెట్లు నాటారు. అనంతరం స్కూలు నుండి పాఠశాల విద్యార్దిని విద్యార్థులతో స్వచ్ఛదనం పచ్చదనం- ఆరోగ్యానికి మూలధనం, ప్లాస్టిక్ వద్దు కాటన్ ముద్దు ,పచ్చదనం ప్రకృతి ధన,పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అను నినాదాలతో 2కే రన్ గ్రామ బొడ్రాయి మీదుగా బస్టాండ్ సెంటర్ వద్దకు చేరుకొని మానవ హారం చేపట్టడం జరిగింది. అదేవిధంగా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో స్వచ్ఛదనం పచ్చదనం, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం, విషయంలో వ్యాసరచన పోటీ నిర్వహణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛాయాదేవి ఏం ఎస్ ఓ,పి.కరుణాకర్ రావు ఎంపీడీవో, ఎండి మోహసిన్ బిన్ అహ్మద్ ఎంపీ ఓ, ఎల్ వరలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎల్ సూరనాయక్ ఏపీవో,శేషయ్య ఏటీఎం, పి దుర్గయ్య కార్యదర్శి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,బండి నాగేశ్వరరావు, పసుపులేటి అజయ్ యువనాయకులు, గ్రామ స్థాయి అధికారులు, వివిధ పాఠశాల టీచర్స్,అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ బాధితుల సహాయార్థం సిపిఎం విరాళాల సేకరణ



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సోమవారం మండల కేంద్రంలోప్రభుత్వకార్యాలయాల్లో సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు విరాళాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న కేరళ ప్రజలనుఆదుకునేందుకు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలను అందజేయడం జరుగుతుందని మానవతా దృక్పథంతో సహకరిస్తున్న ప్రజలందరికీ సిపిఎం పార్టీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఈర్లపల్లిముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలం రెడ్డి మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, కవిడే సురేష్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి,నాయకులు నారిరామస్వామి, అల్లూరి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పట్టణంలో పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు. మొదటగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహెూత్సవం కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఓ వెంచర్లోని మున్సిపల్ 10% భూమిలో మొక్కలు నాటారు. స్వామివారి పాదాల వద్ద విద్యార్థులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం యాదగిరిపల్లి హయగ్రీవ స్వామి వారి ఆలయ ప్రాంతంలోని ఓ వెంచర్ 10%భూమిలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహెూత్సవం కార్యక్రమంలో భాగంగా ఈతమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,ఎక్సైజ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆఫీసులో మెమొరండం ఇచ్చినతెలంగాణ ఉద్యమకాల ఫోరం

-సంగిశెట్టి క్రిస్టఫర్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తించి ప్రజాపాలన దరఖాస్తులో నమోదు చేసుకున్నఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీసులో మెమోరండముసమర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని వారిని ఆదుకోవడానికి హామీలను అమలు చేసి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం స్వామి,బాకారం లావణ్య,జోగు అంజయ్య బత్తిని రవి మల్లం వెంకటేశం,గంధ మల్లమ్మ మంటి రమేష్ గంధ మల్ల బాలయ్య గంగ దారి సత్తయ్య. నస్రిమ,కదిరిని స్వామి, సురుపంగ గణేష్, మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోలర్ స్కేటింగ్ పోటీల్లో మిర్యాలగూడ విద్యార్థికి కాంస్య బహుమతి

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



హైదరాబాదులోని బాచుపల్లి లో నిర్వహించిన ఐదవ ఇంటర్ స్కూల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2024 పోటీల్లో మిర్యాలగూడ విద్యార్థి రాపోలు ఆశ్రిత్ కాంస్య పథకం సాధించాడు. పట్టణంలోని సంతోష్ నగర్ లో నివాసం ఉంటున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ సుధీర్ , మమత దంపతుల కుమారుడు ఆశ్రిత్ ఐదో తరగతి చదువుతున్నాడు. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో స్కేటింగ్లో శిక్షణ పొందాడు. గతంలో పాఠశాల స్థాయిలో జిల్లా స్థాయిలో పలు బహుమతులు సాధించాడు. 11 ఏళ్లలోపు వయసు వారి విభాగంలో ప్రతిభ చూపి పథకం సాధించాడు. ఆశ్రిత్ ను పలువురు అభినందించారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం పై అవగాహన ర్యాలీ

**పినపాక /తరంగాలు**
పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదులు పడతాయని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం " స్వచ్ఛదనం - పచ్ఛదనం" అనే కార్యక్రమాన్ని మండలాల వారీగా ప్రతి గ్రామంలో స్థానిక అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి హెచ్ వి రాంప్రసాద్( ఈ ఈ ఇరిగేషన్), ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, స్థానిక సెక్రటరీ



ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఆశా కార్యకర్తలు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది భాగస్వామ్యంతో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో పిచ్చి మొక్కల తొలగింపు, పరిసరాలను పరిశుభ్రం చేయడం చేపట్టారు. ఆ తదుపరి "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమం పై జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించిన అనంతరం పరిశుభ్రత కార్యక్రమాలపై మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో మండల అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్తులు, స్థానిక యువత, డ్వాక్రా గ్రూప్ మహిళలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులు



**తరంగాలు న్యూస్- మహబూబాబాద్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నేడు మహబూబాద్ జిల్లా అన్ని మండలాలలో ఘనంగా నిర్వహించారు.. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా అన్ని మండలాలలో ర్యాలీలు నిర్వహించి, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ అధికారులు కూడా తమవంతు పాలుపంచుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి బ్యాంకు భరోసా




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో పిఎసిఎస్ బ్యాంక్ ఆత్మకూరు(ఎం) ఖాతాదారులైన రైతు జీడి సాయమ్మ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబానికి బ్యాంకు భరోసాగా 10,000 రూపాయలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, బ్యాంక్ డైరెక్టర్ ఎగ్గిరీ యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ సుబ్బారు వెంకటేశం, బ్యాంక్ సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లెపహాడు కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# మన పరిసరాలను మనమే పరిశుభ్రపరుచుకోవాలి






**-కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపనగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో వార్డు పర్యటన చేసి వార్డులోని చెత్తాచెదారం, మురికి నీళ్లను నిలువ ఉన్న వాటిని పరిశుభ్రపరచి, మరియు పిచ్చి మొక్కలను తొలగించడం మురికి కాల్వలలో స్ప్రే చేయించి మరియు బ్లీచింగ్ పౌడర్ ను చల్లించి సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛ ధనం పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా మున్సిపల్ అధికారులను ప్రజాప్రతినిధులను వార్డు పర్యటన చేపట్టి వార్డులోని మహిళా సంఘాలతో యూత్ సభ్యులతో సమావేశాలు నిర్వహించడం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకొని వెంటనే పరిసరాలను పరిశుభ్రపరచడం ఇండ్లలో నీళ్లను నిల్వ ఉంచడం వల్ల క్రిమి కీటకాలు ఆ నీళ్లల్లో సంచరించి మనం తినే ఆహారంలో క్రిమి కీటకాలు ఆడడంతో అనారోగ్యాల పాలవుతున్నాం. అందుకనే వెంటనే నీళ్లను నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలి బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలి. ముఖ్యంగా ఇంటి ముందట పిచ్చి మొక్కలను పెరగకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. చెత్తాచెదారాన్ని మున్సిపల్ చెత్త ఆటో వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చెత్త ఆటోలో వేయాలని వార్డులోని పురాతనమైన భవనాలు ఉండడం వల్ల వర్షాలు కురవడంతో అట్టి భవనాలు కూలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఈ కార్యక్రమంలో వెంటనే అట్టి భవనాలను గుర్తించి తొలగిస్తామని ముఖ్యంగా మురికి కాలువలలో చెత్తాచెదారం వేయకూడదు. ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు తగ్గించాలి కాటన్ సంచులను వాడాలి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నవీన్ వార్డు స్పెషల్ ఆఫీసర్ పొట్ట శ్రీనివాస్ వార్డు నాయకులు బండారు రవి వర్ధన్ భుషపాక యాదగిరి మల్లేష్ ప్రభాకర్ సుధాకర్ రాజు తోట మహేందర్ నువ్వుల రాజు పోకల నాగరాజు రమేష్ భాస్కర్ బాబు మహిళలు లక్ష్మమ్మ విజయ ఎట్టమ్మ పోచమ్మ లక్ష్మి నిర్మల పుష్ప వార్డు అంగన్ వాడి టీచర్ మేడి భారతి ఆర్పి రాధా తదితరులు పాల్గొనడం జరిగింది.

# సుప్రీం కోర్టు తీర్పు ను రద్దు చెయ్యాలి






**-మాలమహానాడు ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా.**
**-ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి .**
**-తెలంగాణ మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ**

**తరంగాలు /ఖమ్మం కలెక్టరేట్ /**
ఎస్సీ వర్గీకరణ తీర్పును పునర్ పరిశీలించాలని కోరుతూ కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాన్ని ఉద్దేశించి ఖమ్మం జిల్లా తెలంగాణ మాల మహానాడు సంఘానికి చెందిన గుంతెటి వీరభద్రం లింగాల రవికుమార్ ముదుసు జాకోబ్ గులగట్టు ఎల్లయ్య చిలకబత్తిని కనకయ్య దామల సత్యం ఆధ్వర్యంలో నిన్న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని క్రితంలో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అదే సుప్రీంకోర్టు 2004లో ఇచ్చిన తీర్పును కాదని ఈరోజు రాష్ట్రాలకు ఎస్సీ ఎస్టీ ఏ బి సి డి ల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునిచ్చింది ఇట్టి తీర్పు రెండు నాలుకుల ధోరణిగా ఉందని అధికార వర్గానికి అండగా ఇచ్చిన తీర్పులుగా ఉంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి బంగం కలిగించే విధంగా ఈ తీర్పు ఉంది. ఆది కాలములో విడి విడిగా ఉన్న ఎస్సీ కులాలను చదువుకు, నీటికీ, బడికి అంటరానితనం పేరుతో ఊరికి బయట నివసించే ఈ జాతులను సమిష్టిగా ఉండేందుకు షెడ్యూల్ క్యాస్ట్ పేరుతో ఒక దగ్గరకు తీసుకువచ్చి భారత రాజ్యాంగంలో పొందుపరిచారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.అలాగే ఎస్టిలైన ఆదివాసులను పై విధముగానే నివసిస్తున్న వారిని ఆర్టికల్ 342 ప్రకారం సమిష్టిగా జీవించేటట్లు ఏర్పాటు జరిగింది కాబట్టి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు ఏబిసిడిలుగా వర్గీకరించే హక్కు ఒక పార్లమెంటుకు తప్ప సుప్రీం కోర్టుకు లేదని మనవి చేస్తు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది.ఎలాంటి కులగనన జరగకుండా నేనే వర్గీకరణ చేస్తానని బాధ్యతారహితంగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి గారు తన మాట వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాం ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు ఉపాధ్యక్షుడు గాదరి బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు ఎర్ర గంగాధర్ ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేర మల్లయ్య ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ కరాటే వేణు చిరంజీవి బిందె రమేష్ బండ్ల నిర్మల జ్యోతి నగర అధ్యక్షుడు తురక నాగేశ్వరరావు దారా సంజీవరావు బి అరుణ చింతల రవి నీరుదు రాంబాబు కల్లూరు శ్రీనివాస్ ఊళ్లోజు ఉదయ్ మీడియా ప్రతినిధులు గుర్రం మనోజ్ పాగా యోనాల తో పాటు జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు

## స్వచ్ఛదనం-పచ్చదనం పై ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములు చేయాలి

**-తిమ్మాపురం గ్రామ సభలో మాట్లాడిన ఐబీ డిఈ గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ ప్రసాద్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం'కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొని మాట్లాడారు. తిమ్మాపురం గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి అధికారులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళ సమ భావన సంఘం అధ్యక్షురాలు దాచ శ్రీలత శ్రీహరీ గుప్తా, పంచాయతీ కార్యదర్శి ఎన్ శిరీష,అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి,వివీకే ఎన్ సరిత, ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, అంగన్వాడీ ఆయా ఎండీ నస్రీన్,గ్రామ పంచాయతీ సిబ్బంది, కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## ఎస్సై కృష్ణయ్యని సన్మానించిన సింగిల్ విండో డైరెక్టర్

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ తండ నర్సింహ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి స్థానిక ఎస్సై కృష్ణయ్యని పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు .

## నూతన వైద్యధికారిని సన్మానించిన టీజేయూ మండల కమిటీ

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణని టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు . గోరు వెచ్చని నీటిని తాగాలని సూచించారు . మీ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు . ఎలాంటి ఆరోగ్య



ఇబ్బందులు అనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# దళిత మహిళ పై పోలీసుల దాష్టీకం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
దళిత మహిళపై చెప్పలేని తరహాలో థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇలాంటి ఘోరమైన చర్యకు పాల్పడిన పోలీసులను వెంటనే విధుల నుండి శాశ్వతంగా తొలగించి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సేల్ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షులు చెడిపెల్లి రఘుపతి, మోత్కూర్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి కూరెళ్ళ రమేష్. సైబరాబాద్ పరిధిలోని షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత భీమయ్య దంపతులను పోలీసులు ఓ దొంగతనం ఆరోపణలపై అదుపులోకి తీసుకున్నారు. పక్కింట్లో నివాసముంటున్న నాగేందర్ అనే వ్యక్తి వీరిపై గత నెల 24వ తేదీన షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు తమ ఇంట్లో బంగారం దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి మరో నలుగురు పోలీసు సిబ్బంది రఫీ, మోహన్ లాల్, కరుణాకర్ ,అఖిల, అనే మొత్తం ఐదు మంది పోలీసులు సునీత భీమయ్య దంపతులను మొదట అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భర్త భీమయ్యను వదిలేసిన పోలీసులు కుమారుడు 13 ఏళ్ల జగదీష్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు తల్లి కొడుకులను అదుపులోకి తీసుకొని పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇంటరాగేషన్ చేశారు. డిఐ రాంరెడ్డి సునీతను చిత్రహింసలకు గురి చేసినట్టు బాధితురాలు పేర్కొంది. పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చిన రాత్రి తనను కన్నకొడుకు ముందే బట్టలు విప్పించి కాళ్ల మధ్యన కర్రలు పెట్టి బూటు కాళ్లతో తొక్కుతూ చీర విప్పించి చెడ్డి తొడిగించి కన్న కొడుకు జగదీశ్వర్ ముందే థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులు. షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు నలుగురు పోలీసుల వీరంగం.దొంగతనం ఒప్పుకోకపోవడంతో ఆమె కొడుకు అయిన జగదీశ్వర్ ను కూడా అరికాళ్ళపై లబ్బర్ బెల్ట్ తో కొట్టినట్టు బాధితులు పేర్కొన్నారు. కొడుతున్న దెబ్బలకు తాళలేక మూర్చపోయి స్పృహ తప్పిపోగా సునితను ఇంటికి పంపించారు. అది కూడా ఆమెపై ఫిర్యాదు చేసిన వ్యక్తి కారులోనే ఇంటికి పంపించడం గమనార్హం. బంగారం దొరికింది.నాగేందర్ ఇంట్లో బంగారం పోయిందని ఆరోపణలు ఎదురుకుంటున్న బాధితురాలు సునీత ఇంటి ముందు బంగారం దొరికిందని, ఈ దొంగతనం చేసింది సునీతనేనని ఆరోపణలపై ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు అరాచకం సృష్టించారు అయితే మొత్తం 26 ఆరు తులాల బంగారం రెండు లక్షల నగదు పోయిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారాని అందులో నుండి ఒక తులం బంగారం నాలుగు వేల రూపాయలు రికవరీ చేసినట్టు చెబుతున్నారు పోలీసులు.దళిత మహిళ పై చెప్పలేని తరహాలో పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘోరమైన చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి ఘోరమైన చర్యలకు పాల్పడిన పోలీసులను వెంటనే విధులనుండి శాశ్వతంగా తొలగిచి, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించి బాదితురాలికి తగిన న్యాయం చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో మోత్కూరు మున్సిపాలిటీ ఎస్సీ సేల్ అధ్యక్షులు చెడిపెల్లి రఘుపతి ప్రధానకార్యదర్శి కూరెళ్ళ రమేష్,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్, బందెల శ్రీను నరేష్, వెంకన్న, కడమంచి యాదగిరి,కూరెళ్ళ సందీప్,పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్నేహితుల దినోత్సవం వేడుకలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్లో విద్యార్థులు ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి, స్వీట్లు తినిపించుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలొ పాఠశాల కరెస్పాండంట్ మిర్యాల దుర్గాప్రసాద్ ,ప్రిన్సిపాల్ మిర్యాల అన్నపూర్ణ మరియు ఉపాధ్యాయులు స్వప్న ,వైష్ణవి, ప్రశాంతి,రాధిక,రేణుక,ఫర్జాన, సరళ,కల్యాణి,కృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన సదస్సు





**తరంగాలు/దామెర:**
హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి హర్షం శ్రీను పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితులలో మనచుట్టు వున్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని గుర్తు చేశారు. నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి . ఇళ్లల్లో నిల్వ ఉన్న తడి చెత్త, పొడి చెత్తను తరలించడం కోసం గ్రామపంచాయతీ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. అదేవిధంగా పర్యావరణాన్ని రక్షించుకునే విధంగా మొక్కలను నాటాలని ఆయన అన్నారు. గ్రామంలోని వీధి వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ గ్రామపంచాయతీ ఆవరణంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, కారోబార్, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, విద్యార్థులు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఎండి యాకుబ్ బాబా




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కత్తి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి వెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ యాకూబ్ బాబాకు రాష్ట్ర అధ్యక్షులు కత్తి వెంకటస్వామి నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన యాకూబ్ బాబా మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం బలోపేతం చేస్తానని, జిల్లాలో లెక్చరర్స్ సమస్యలను రాష్ట్ర కమిటీకి తెలిపి , పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లాలోని లెక్చరర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిమాల కృష్ణ, తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి కర్తాల శ్రీనివాస్, శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలంగాణ ప్రైవేట్ కళాశాలల మేనేజ్మెంట్ జాయింట్ సెక్రెటరీ సింగబోయిన మల్లేశం వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె శ్రవణ్ రెడ్డి కృషి ఐటిఐ ప్రిన్సిపాల్ నామోజు రమేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మృతుడు కొండం విఠల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో ఇటీవల మరణించిన కొండం విఠల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన బత్తిని లింగయ్య గౌడ్ 90,000/-ల విలువగల పాడి గేదె విద్యుత్ షాక్ తో మృతి చెందింది. బాధిత రైతు విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీల కోసం జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ కార్యక్రమం.



**తరంగాలు న్యూస్ మహబూబాబాద్**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నందమూరి నగర్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఇబ్బందులు కలుగవద్దని,మహిళలు కూర్చోవడానికి, తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు జనతా గ్యారేజ్ అధ్యక్షుడు షేక్ అంజద్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ మరియకు,గర్భిణీ స్త్రీలకు కూర్చునుటకు చాపలు,వాటర్ క్యాన్ లు తన జనతా గ్యారేజ్ బృందం సభ్యులు షేక్ ముబిన్, ఎండీ .యాకుబ్ కలిపి పంపిణి చేశారు.

## వృద్దురాలికి బియ్యం, కిరణం , చీర అందించిన చిన్నగూడూరు ఎస్.ఐ ఝాన్సీ, మరిపెడ సీఐ హాతిరం

**తరంగాలు న్యూస్ -చిన్న గూడూరు**



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూర్ మండలంలో నివాసం ఉంటున్న కామరాపు దానమ్మ,వయసు:103 అయినవారు పట్టించుకోకుండా వదిలేయడంతో చాలా దీననీయ పరిస్థితులో ఉన్నందున మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ నేతృత్వం లో చిన్నగూడూరు ఎస్.ఐ ఝాన్సీ, మరిపెడ సీఐ హాతీరం సహృదయం తో ఒక నెలకు సరిపోయేల కిరాణం సామాను, బియ్యం బస్తా మరియు చీర అందించి బాసటగా నిలవడం జరిగింది.

## చట్టాల పట్ల పిల్లలకు అవగాహన కలిగి ఉండాలి

### -ఎస్ఐ గండ్రాతి సతీష్



**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**
చట్టాల పట్ల పిల్లలకు అవగాహన కలిగి ఉండాలని నర్సింహులపేట ఎస్సై సతీష్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల నందు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేక ఆదేశాల మేరకు పిల్లలకు కళాజాత బృందం మరియు షీ టీమ్స్ ఆధ్వర్యంలో డైల్ 100 సైబర్ నేరాలు మూఢనమ్మకాలు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు రోడ్డు ప్రమాదాలు మరియు ఆకతాయాలనుండి అమ్మాయిలు ఆత్మ రక్షణ ఎలా వాటిపై కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి చెడు అలవాట్లకు దూరంగా ఉండి జన్మనిచ్చిన తల్లిదండ్రులు విద్యాబోధన నేర్పిన గురువులకు మంచి పేరు పఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు పార్వతి పీసీ రమేష్ మానవ అక్రమ రవాణా నిరోధక బృందం సుప్రజ జయశ్రీ రేణుక పోలీస్ కళాజాత బృందం నుండి సతీష్ తిరుపతి ప్రిన్సిపాల్ ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కేహెచ్ఆర్

**-నిరుపేదలకు అండగా నేను ఉంటా కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన వల్లపు నర్సింహా మాస్ ఆక్సిడెంట్ లో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేదలకు అండగా నేను ఉంటా ఆపదలో ఉన్న వారికి అన్ని విధాలుగా ఆదుకుంటా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి బాలకిష్టయ్య మేడి చంద్రయ్య సంఘపాక సతీష్ వస్తుపుల మల్లేష్ మేడి స్వామి మౌర్య కొమ్ము సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలి





**-మండల స్పెషల్ ఆఫీసర్ రాజారాం**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సోమవారం రోజు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం) గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి మండల ఎంపీడీఓ రాములు నాయక్ గారి అధ్యక్షతన జరిగిన గ్రామ సభ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు నాయకులు ప్రజలు తెలిపిన అభిప్రాయాల మేరకు ముఖ్య అతిథిగా హాజరు అయిన మండల ప్రత్యేక అధికారి (జిల్లా మత్స్య శాఖ అధికారి) రాజారాం మరియు గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ రాములు నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు చేపట్టే ఏ కార్యక్రమం అయినా తమ వంతుగా ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నేడు తేది 05/08/2024 నుండి 09/08/2024 వరకు 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది అని ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి స్థానిక పారిశుధ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి, అఖిల పక్ష నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, యాస లక్ష్మా రెడ్డి, బీసు చందర్ గౌడ్,గజరాజు కాశీనాథ్, యాస ఇంద్రారెడ్డి, పోతగాని మల్లేశం, లోడి వెంకటయ్య, కోరే భిక్షపతి, కానుగంటి శ్రీశైలం,మజ్జిగ రాంబాబు, కోరే మల్లేశం, మజ్జిగ నరేష్, అంగన్వాడి టీచర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఎన్ఎంలు , ఆశా వర్కర్ లు , వీవోఏ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో మరియు పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, మరియు పచ్చదనం పెంచడం మే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కొత్తగూడెం లోని రామవరం రామవరం 6 వార్డులో చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ భూమిలో పిచ్చి మొక్కలను మరియు చెత్తను అక్కడి ప్రజలు మరియు అధికారులతో కలిసి తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ పచ్చదనం పెంపు లక్ష్యంతో ప్రభుత్వం ఆగస్టు 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పచ్చదనం పెంచే దిశగా మొక్కలు నాటి వాటి ని పూర్తిస్థాయిలో సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలోతగ్గించాలని సూచించారు. వాడుకలో లేని మరుగుదొడ్లను తొలగించాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం నిర్వహించిన ప్రభుత్వ భూమిలో అంగన్వాడి కేంద్రం నిర్మించడానికి తగిన ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి,కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషు, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ రావు, కొత్తగూడెం సింగరేణి సివిల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామకృష్ణ మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :**
సత్తుపల్లి పట్టణం-తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు.అనంతరం వేంసూర్ రోడ్డులో స్కూల్ విద్యారిని,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మరియు పోలీసు ఉన్నత అధికారులు,స్కూల్ యాజమాన్యాలు, విద్యార్థులు,కాలేజ్ విద్యార్థులు,పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-తహసీల్దార్ సూర్యనారాయణ**





**పినపాక/తరంగాలు**
గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత పచ్చదనాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఈ నెల ఐదు నుంచి తొమ్మిదొవ తారీఖు వరకు నిర్వహించనున్నది. దీనిలో భాగంగా సోమవారంనాడు పినపాక మండలం జానంపేట ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సూర్యనారాయణ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని , నాటిన వాటిని సంరక్షించాలని అన్నారు. మొక్కలు నాటి పర్యవేక్షించినప్పుడే వాతావరణం ఆహ్లాదకరంగా మారి సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు సమృద్ధిగా జీవనం సాగిస్తారని చెప్పారు. మొక్కలు నాటడం మానవ కర్తవ్యం కాబట్టి ప్రతి వ్యక్తి తమ కర్తవ్యాన్ని తప్పకుండా నెరవేర్చాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం , వాటి వల్ల కలిగే దుష్ఫలితాలు మరియు పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు గెలుపొందిన విద్యార్థులు సమీరా ,మహేశ్వరి మరియు అభినయ్ లకు తహసీల్దార్ సూర్యనారాయణ బహుమతులు అందజేశారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పినపాక మండలాధ్యక్షులు దూళిపూడి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రహీమ్, పాఠశాల ఉపాధ్యాయులు , పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గంధమల్ల చెరువును సందర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో గంధ మల్ల చెరువును ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గందమల్ల గ్రామం ముంపు లేకుండా రిజర్వాయర్ నిర్మిస్తామన్నారు. ఉన్న చెరువునే డెవలప్ చేసి 1.4 టీఎంసీల కెపాసిటీతో గందమల్ల రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి వచ్చేలా రిజర్వాయర్ నిర్మిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గందమల్ల రిజర్వాయర్ ను విస్మరించిందన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 9 టీఎంసీలు, 4 టీఎంసీల కెపాసిటీతో రిజర్వాయర్ నిర్మిస్తామని కాలయాపన చేసిందే తప్ప తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదన్నారు.తపాసుపల్లి,నవాబ్‌పేట రిజర్వాయర్ల ద్వారా నీటిని ఆలేరుకు తరలించి రైతుల కష్టాలను తొలగిస్తామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఆలేరులో ఇంటింటికీ గోదావరి జలాలు అందించి తాగునీటి కష్టాలను తీర్చుతామన్నారు.గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 522 కోట్ల రూపాయల వ్యయం కానున్నట్లు తెలిపారు. గంధమల్ల రిజర్వాయర్ 50వేల ఎకరాల ఆయకట్టు వరకు ఉంటుందన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు మాస్కులు,గ్లౌజులు

**-25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి**

**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోగల 25వ వార్డులో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి, ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ కార్మికులకు గ్లౌజులు, మాస్కులను అందజేయడం జరిగింది.అనంతరం గోదాల జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు కరోణ విపత్కర పరిస్థితుల్లోనూ చేసిన సేవలు మరువ లేనివని, పారిశుద్ధ కార్మికులు చేస్తున్నటు వంటి సేవలను గుర్తించి వారికి మాస్కులు,గ్లౌజులు అందజే యటం నాకు చాలా ఆనందకరంగా ఉందన్నారు.వీధుల్లో చెత్తను ఊడుస్తూ,మురికి వాడల్లో మురికి కాలువల్లో మురికినీ,చెత్తను తీస్తూ కనీసం చేతులకు గ్లౌజులు లేకుండా ముఖానికి మాస్కులు ధరించకుండా వాసనలను భరిస్తూ ఉన్నటువంటి మున్సిపల్ కార్మికులకు మాస్కులు ధరించాలని,అసలే సీజనల్ వ్యాధుల దృశ్యా పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మన వార్డు ప్రజలతోపాటు పట్టణ ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారు మరియు మన మిర్యాలగూడ పట్టణం కూడా పరిశుభ్రంగా ఉంటుందన్న నినాదంతో పారిశుద్ధ్య కార్మికులు చేతులకు గ్లౌజులు,మస్కులు ఎల్లప్పుడూ ఉంచుకోవాలని సూచించారు.ఇక నుండి వార్డుల్లో చెత్తను సేకరించినప్పటి నుండి మురికి కాలువలో చెత్తను మురికి కుప్పలను తీసేటప్పుడు మాస్కులు బ్లౌజులు తప్పకుండా ధరించి పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు అలాగే సంవత్సరానికి సరిపడా మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వార్డు ప్రజలు మాట్లాడుతూ మా వార్డ్ ఇంచార్జ్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో, పాటు మరియు మా వార్డు ప్రజలతో మమేకమై నేను ఉన్నాను అంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ మా 25 వ వార్డుని పారిశుద్ధ్యంలో పట్టణంలోనే ప్రథమ స్థానంలో ఉంచాలని జానకిరామ్ రెడ్డి, చేస్తున్న కృషి ఏనలేనిది అని కొనియాడారు వారికి మా సహకారం ఎల్లవేళలా తప్పకుండా ఉంటుంది అని వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సొంత భవనంతోనే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి






**–బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**

**తరంగాలు/నడికూడ:**
భారతీయ జనతా పార్టీ నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండలంలోని సమస్యలపై ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గ ప్రభారి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ నడికూడ లో సొంతభవనంతోనే పోలీస్ స్టేషన్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. నడికూడ మండల పరిధిలోని నాలుగు గ్రామాలు దామెర పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్నాయి వాటిని కూడా నడికూడా పోలీస్ స్టేషన్లో కలపాలి. నడికుడ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిని శాయంపేట నుంచి నడికుడకు లేదా పరకాల పోలీస్ స్టేషన్కు తీసుకురావాలి. మండల ఏర్పాటు చేసి ఆరేండ్లు దాటిన ఇప్పటివరకు ఎంపీడీవో సొంత భవనం లేదు మరియు ఏ ఆఫీసులో కూడ సిబ్బంది పూర్తిస్థాయిలో కూడ లేరు అని అన్నారు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలి. కంఠత్మకూర్ హై లెవెల్ బ్రిడ్జ్ త్వరగా పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురు ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, కొత్తగూడెం ప్రభారి దేవునిరి మేఘనాథ్, మండల అధ్యక్షుడు గోగుల రాజి రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మార్త రాజభద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మార్తా బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శులు గొనేల కోటేశ్వర్, బనాల శ్రీనివాస్, దండు సురేష్, ఎరుకల దివాకర్, నల్ల ప్రవీణ్ కుమార్, హరికృష్ణ, మోతే సుదర్శన్ రెడ్డి, జల ఇంద్రసేనారెడ్డి, సల్పాల సురేష్, మొగ్రి మొగిలి, కృష్ణారెడ్డి, కృష్ణకర్, బండ రాంప్రసాద్, అల్లం వజ్రం, వెంకన్న, బండ్ల వేణు, కాసగాని రాజ్ కుమార్, కాసగాని సాయి కుమార్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
బిఆర్ఎస్ వి జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల శ్రావణ్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ,దశాబ్ది కాలం పోరాటాలు సాగిస్తూ, గెలుపైన ఓటమైన ప్రజలతోనే నా జీవితం, ప్రజలతోనే నా జీవనం అంటూ,గులాబీ సైనికుల అందరిలో స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగుతున్న జననేత చాడ కిషన్ రెడ్డి, జన్మదిన సందర్భంగా నేడు బి ఆర్ ఎస్ వి జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల శ్రావణ్ గౌడ్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి కిషన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వమ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది అనంతరం చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో నాయకులు అలుగుబెల్లి సైదిరెడ్డి ఎర్రమద శంకర్ రెడ్డి కర్నాటి మల్లేష్, కొండాపురం అరుణ్ కొప్పు మహేష్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## టాయిలెట్స్ లేవనే విద్యార్థినిలు ఎమ్మెల్యేకు మొర

**-కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం**



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ పార్క్ ప్రాథమికోన్నత పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి. ఎల్. ఆర్ చొరవతో చర్యలు తీసుకున్నారు. సోమవారం ఉదయం ఆ పాఠశాలలో ఆకస్మికంగా ఫ్రైర్ లో పాల్గొన్న ఆయన, టాయిలెట్స్ లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు తెలియజేయడంతో, వెంటనే కాంట్రాక్టర్ ని పిలిపించారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారం రోజుల్లో టాయిలెట్స్ నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన చర్యలపై విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## మాదారం కాలనీలో స్వచ్ఛదనం పచ్చదనం




**తరంగాలు/పరకాల:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున పరకాల మున్సిపాలిటీ పరిధి పదవ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ర్యాలీ పదో వార్డు పరిధిలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ మాట్లాడుతూ పదో వార్డు పరిధిలోని ప్రజల ఇండ్లలో, పరిసర ప్రాంతల్లో పరిశుభ్రతను పాటించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా దోహద పడేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదు రోజులపాటు చేపట్టిన కార్యక్రమంలో మొదట సోమవారం రోజు లోతట్టు ప్రాంతాలు, అపరిశుభ్రతతో చెత్తాచెదారంతో శిథిలావస్థలో ఉన్న భవనాలు నీటితో నిల్వ ఉన్న ప్రాంతాలు గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 10 వ వార్డు ఆఫీసర్ కే. శోభరాణి, ఆశ వర్కర్ సరిత, ఆర్. పి శిరీష, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమం విజయవతం చేయండి






**-ఎమ్మెల్యే -బి ఎల్ అర్**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం- పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు యాద్గరిపల్లి గ్రామంలో ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ ఐదు రోజుల వినూత్నమైన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున అధికారులు, గ్రామపంచాయతీ , సిబ్బంది, ప్రజలు అందరు సమన్వయం చేసుకొని బాధ్యతగా పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.. అలాగే ప్రస్తుతం వస్తున్న విష జ్వరాలని పూర్తిగా కట్టడి చేయాలి అంటే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఈ ఐదు రోజుల కార్యక్రమంలో మొక్కలు నాటడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను ప్రేరేపించాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో, అధికారులు కాంగ్రెస్ నాయకులు మరియు బియ్యాల బ్రదర్స్ పాల్గొన్నారు.

# దళిత బంధు రెండోవ విడత నిధులను వారం రోజుల్లో విడుదల చేస్తా

**–ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క..**
**–దళిత బంధు నిధులను అకౌంట్ లలో జమ చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**
**–ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క ,సహచర మంత్రులు కృషి చేయాలి..**
**–ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం**
**–కోగిల మహేష్ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు**






**తరంగాలు/పరకాల:**
సోమవారం రోజున పరకాల నియోజకవర్గ కేంద్రంలో దళిత బంధు సాధన సమితి రాష్ట్ర స్థాయి సమావేశం నియోజకవర్గ ఇంఛార్జి ఏకు కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేష్ మాట్లాడుతూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపలా దళిత బంధు ప్రవేశపెట్టిన గత ప్రభుత్వం లో లబ్ధిదారులకు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిధులు ఫ్రీజ్ చేసారని, ఎన్నికలు అయిన నిధుల విడుదలలో జాప్యం అయిన నేపథ్యంలో ఎన్నో పోరాటాలు, ధర్నాలు చేస్తూ, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని, మంత్రి వర్యులు సీతక్క ని, స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కలిసి వినతి పత్రాలు ఇచ్చి మన ఆశ గోస అయిన దళిత బంధు నిధులు విడుదల చేయాలని కోరడం జరిగిన తరుణంలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గత నాలుగు రోజుల క్రితం రెండోవ విడత దళిత బంధు నిధులని లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తామని తెలపటం హర్షణీయం అని, యావత్ తెలంగాణ రాష్ట్ర దళిత బంధు లబ్ధిదారుల అందరి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి వర్యులు సీతక్క లకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, బట్టి విక్రమార్క వెంటనే ఆ నిధులు దళితుల ఖాతాల్లో జమ చేసి కుటుంబాల్లో, జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ మడిగొండ రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి శ్రీనివాస్, సలహాదారు దీటి బాలనర్సు, ఎలుక దేవయ్య, చిలుముల దేవదాసు, బుల్లబ్బాయి, బెజ్జంకి కిష్టయ్య, పొత్తురి అంజయ్య, దామెర శంకర్, నిషాని కిరణ్, బెజ్జంకి శంకర్, మాతాంగి శేఖర్, జంగపెల్లి పోచయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాకు ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

### -సభా స్థలాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల,సిపి సునీల్ దత్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా వైరాకు ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు.నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న వ్యవసాయ రైతాంగ సదస్సు లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు.బహిరంగ సబా స్థలాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, ఏసిపి రహమాన్, సిఐ సాగర్ పరిశీలించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లను ముఖ్యమంత్రి ప్రారంభిచనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతాంగ సంక్షేమ పథకాలపై రుణమాఫీ సంబరాలు జరపాలనీ, రైతు సదస్సులో శాఖల వారీగా స్టాల్స్ ఏర్పాటు చేస్తామని,ఈ రైతాంగ సభ రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలిచిపోయేటట్టు చేస్తామన్నారు.

# అర్జీదారుల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### -అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

అర్జీదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి తగుచర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన బి. రమణ, భర్త లేటు క్రిష్ణ, వెటర్నరీ ఆఫీసు ఖమ్మంనందు ఆఫీసు సబార్డినేటుగా విధులు నిర్వహించి, 2021 సంవత్సరంలో రిటైర్మెంట్ కావడం జరిగినదని, తనకు రావాలసిన పి.ఆర్.సి. బకాయిలు మంజూరు చేయాలని తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి సూచించారు. కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంకు చెందిన వుప్పెల వెంకటరెడ్డి తనకు సింగరాయపాలెం రెవెన్యూ సర్వే నెం.180/అ:/1లో 0.22 ఎకరాలు, 240/బిలో 2.04, 245/అ/1/లో 0.07, 288/ఆలో 4.33, 243లో 2.21, 289/ఆ/2లో 0.39 మొత్తం 11.06 ఎకరాల వ్యవసాయ భూమి వారసత్వంగా సంక్రమించి తన హక్కు భుక్తములో పట్టాదారు పాసు పుస్తకం ఖాతా నెం. 40 కలిగి ఉన్నానని అట్టి భూమిని జూలై 2021లో తన భార్య వుప్పెల స్వరూప పేరున దస్తావేజుపై స్వాధీన అగ్రిమెంటు ఇవ్వడం జరిగినదని అందుకు తన భూమిని కాజేయాలనే నెపంతో మదిగొండ మండలంకు చెందిన తన బంధువులు అయినటువంటి గాంధీ సంజీవరెడ్డి గ్రామం పండ్రేగుపల్లి, గాంధీ కృష్ణవేణి భర్త సంజీవరెడ్డి, గాంధీ స్పందన తండ్రి సంజీవరెడ్డి, గాంధీ సుచిత్ర, తండ్రి సంజీవరెడ్డి, గ్రామం పండ్రేగుపల్లి, ఎరబోలు కృష్ణారెడ్డి, తండ్రి అచ్చిరెడ్డి గ్రామం మాదాపురం ఐదుగురు వ్యక్తులు తనను కిడ్నాప్ చేసి చంపుతామని బెదిరించడం జరిగినదని అట్టి భూమిలో మార్చి, 2022న కొనిజర్ల తహశీల్దారు కార్యాలయంలో 10.24 ఎకరాల భూమిని గాంధీ సంజీవరెడ్డి పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అట్టి విషయంలో విచారణ జరిపి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయవలసినదిగా సమర్పించిన దరఖాస్తును పోలీసు కమీషనర్ ఖమ్మంకు పరిశీలన నిమిత్తం పంపించారు. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లికి చెందిన నూకల ఉమాదేవి, భర్త వీరబాబు తాను మీ సేవా కేంద్రంకు తెల్దారుపల్లి గ్రామానికి దరఖాస్తు చేసుకోవడం జరిగినదని, ఈ-గవర్నెన్స్ సొసైటీ పేరుతో 10 వేల రూపాయలు డి.డి. తీసి, కలెక్టర్ వారి కార్యాలయంలో ఇవ్వడం జరిగినదని నోటిఫికేషన్ మారినందున గతంలో జారీచేసిన నోటిఫికేషన్ రద్దు చేసి డిడి కట్టిన నగదును తిరిగి ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కలెక్టరేట్ కార్యాలయపు ఏ.ఓ.కు సూచించినారు.కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంకు చెందిన డి.ఉపేందర్‌రావు తాను గత జూలై లో బ్రౌన్స్ కాలనీ ఎదురుగా ఉన్న ఇండెన్ పెట్రోల్ బంక్ నందు పెట్రోలు పోయించుకోవడం జరిగినదని అట్టి పెట్రోలులో నీరు కలవడం వలన తన ఆటో పాడయిపోయినదని, అట్టి పెట్రోలు బంకు యజమాన్యంపై చర్యలు తీసుకోగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి సూచించినారు. ఈ'గ్రీవెన్స్‌డే జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ డ్రగ్ వన్ స్టెప్ టెస్ట్ డివైస్ తో గంజాయి సేవించిన వారి గుర్తింపు..!





తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ గంజాయి సేవించిన వారికి జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రభావాన్ని తెలుసుకోవడానికి గాను సోమవారం మిర్యాలగూడ పోలీసులు ఆకస్మిక తనిఖీచేశారు. అందులో భాగంగా ఇద్దరు కౌన్సిలింగ్ తీసుకున్న వారిని మరియు ఇద్దరు అనుమానితులను మల్టీ డ్రగ్ వన్ స్టెప్ టెస్ట్ డివైస్ ద్వారా తనిఖీ చేశారు. 66 కాగా ఇద్దరు కౌన్సిలింగ్ తీసుకున్నవారికి నెగెటివ్ రిపోర్ట్ రాగా మరో ఇద్దరు కౌన్సిలింగ్ తీసుకోని అనుమానితులకు 'పాజిటివ్ రిపోర్ట్ వచ్చినదని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. 66 వారు ఈమద్య కాలంలో గంజాయి సేవించినట్లు రుజువు అయినదని జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ తీసుకున్న వారిపై నిఘా కొనసాగిస్తూ వారు చెడుమార్గంలో మళ్ళకుండా చూసుకుంటున్నట్లు తెలిపారు. వకరు కొత్తగా మాధక ద్రవ్యాలు సేవించినట్లుగా పాజిటివ్ రిపోర్ట్ వచ్చిన హౌసింగ్ బోర్డు మరియు చర్చ్ రోడ్డు కు చెందిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు.పోలీసు శాఖ వారివద్ద విరివిగా అందుబాటులో ఉన్న మల్టీ డ్రగ్ వన్ స్టెప్ టెస్ట్ డివైస్ ద్వారా అనుమానితులపై అకస్మాత్ పరీక్షలు నిర్వహించి మాదక ద్రవ్యాలు సేవించినట్లుగా రిపోర్ట్ వచ్చిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడును అని ఆయన తెలిపారు. జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గంజాయి సరఫరా మరియు గంజాయి సేవిస్తున్నవారిపై మిర్యాలగూడ పట్టణ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి గంజాయి నిర్మూలనలో భాగంగా ఇప్పటివరకు మిర్యాలగూడ పరిధిలో (35) మంది గంజాయి సరఫరా దారులను పట్టుబడి చేసి వారినుండి (153) కేజీల గంజాయిని స్వాధీనపర్చుకొనైనది మరియు (5) కేసులు నమోదు చేసి నిందితులను రిమాండుకు పంపించడం జరిగినదని తెలిపారు. మరోవైపు గంజాయి సరఫరా దారులు మరియు గంజాయి సేవిస్తున్న వారిలో మార్పు కొరకు జిల్లా యస్. పి" మిషన్ పరివర్తన్" పేరుతో కౌన్సిలింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసినారు. అందులో భాగంగా జూలై 30న (25) మందిని వారి సంరక్షకులతో యుక్తంగా నల్లగొండ జిల్లా హెడ్ క్వార్టర్ కు పంపించి కౌన్సిలింగ్ ఇప్పించడం జరిగిందని తెలిపారు.

# తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొన్న కౌన్సిలర్ రజినీ నవీన్



తరంగాలు/పరకాల:

సోమవారం రోజున పరకాల పట్టణంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొన్న 13వ డివిజన్ కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన పిల్లలకి వెంటనే తల్లి పాలు తాగించడం వలన వివిధ పోషకాలు పిల్లలకు అందుతాయి అని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని మరియు పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ అంగన్వాడీ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ మంగళవారం ఉదయం 8:30 నిమిషాలకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని గౌట్ జూనియర్ కళాశాల ఎదురుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మరియు మిర్యాలగూడ కార్పెంటర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం కలదు.. కావున ఇట్టి కార్యక్రమంలో విద్యావంతులు , మేధావులు , ఉద్యమ నాయకులు, కుల సంఘాలు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ప్రతీ ఒక్కరూ పాల్గొనవల్సిందిగా ఆహ్వానిస్తున్నాము కార్యక్రమం నిర్ణీత సమయంలో ప్రారంభం అవుతుంది.. కావున ప్రతీ ఒక్కరూ సమయపాలన పాటించగలరు.

# స్వచ్ఛ ధనం, పచ్చదనం లో పోలగాని వెంకటేష్ గౌడ్



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ రాయినిపాలెం గ్రామపంచాయతీలో నేను నా మిర్యాలగూడ భాగంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపుమేరకు స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ధనం పచ్చదనం లో పాల్గొన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్, కార్యదర్శి రమణ, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండ కలెక్టరేట్ ముట్టడించిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

నల్గొండ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ముట్టడి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు. వారు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# విద్య రంగ సమస్యల పరిష్కారానికై పి డి ఎస్ యు ఛలో కలెక్టరేట్

**-ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల సమస్యలు పట్టవా**
**-ఎస్.నాగేశ్వర రావు పి డి ఎస్ యు జాతీయ నాయకులు**









**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తగిన ప్రాదాన్యత ఇవ్వడం లేదని పి డి ఎస్ యు జాతీయ నాయకులు ఎస్.నాగేశ్వర రావు (ఓయూ రీసెర్చ్ స్కాలర్ ) ప్రశ్నించారు.సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యూ) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ,వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగిన పి డి ఎస్ యూ ధర్నా కార్యక్రమాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ ధర్నా కార్యక్రమం లో భాగంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్ నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో ర్యాలీగా హన్మకొండ కలెక్టరేట్ కి చేరుకొని గంటసేపు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హన్మకొండ అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డికి, అలాగే ఏకశిల పార్క్ నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ధర్నా చేసి ఏ.ఓ.శ్రీకాంత్ కి ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.నాగేశ్వర రావు మాట్లాడుతూ పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ విద్యారంగ అభివృద్ధి కి నోచుకోలేదని,మేము అధికారంలోకి వస్తే అబివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ అధికారం చేపట్టాక ప్రభుత్వ విద్యారంగానికి మొండి చెయ్యి చూపిందని మండిపడ్డారు.తాజాగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యార్థులకు,విద్యా సంస్థలకు అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని గురుకులాలు,వసతి గృహాలకు సొంత భవనాలు లేకపోవడంతో శిధిలమైన భవనాలలో భయానక వాతావరణంలో విద్యార్థులు ఉంటున్నారని అవేదన వ్యక్తం చేశారు.గత కొన్ని సవత్సరాలుగా 8వేల కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని సకాలంలో రిలీజ్ చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మధ్యహ్న బోజన వసతి కల్పించాలని,హై స్కూల్ స్థాయి నుండి పీజీ స్థాయి విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసు వసతి కల్పించాలని ప్రభుత్వ పెద్దలకు,అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, తక్షణమే తమ వైఖరి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని,కానీ ధరలకు తగినవిధంగా విద్యార్థులకు స్కాలర్షిప్,మెస్ ఛార్జీలు పెంచలేదని,ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందడం లేదని,తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల పక్షాన మానవీయంగా ఆలోచించాలని కోరారు.రాష్ట్రంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రకరకాల పేర్లతో విద్యార్థులు, తల్లిదండ్రుల వద్ద నుండి లక్షలాది రూపాయలు ఫీజుల దోపిడీకి పాల్పడుతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారే తప్ప అరికట్టలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని యెడల రాబోయే కాలంలో విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహరావు,జిల్లా నాయకులు వంశి, పృథ్వి,అఖిల్, అజారుద్దీన్, చరణ్,నిఖిల్,శ్రీ దత్త, సందేశ్,సిద్ధార్థ,అజయ్, రవికుమార్,యువ,రాహుల్, గణేష్, ఐజాక్, యాకూబ్,రాజ్ కుమార్,అబ్దుల్ రహమాన్, మహేష్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

కాళోజి కళాక్షేత్రం పనులను ఆగస్టు 20 తారీకు లోపు పూర్తి చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి,హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య,జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులను,నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మాణంలో ఉన్న కాలేజీ కళాక్షేత్రంలో జరుగుతున్న నిర్మాణ పనులు గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, ఆగస్టు 20 లోగా అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. నిబంధనల మేరకు నిర్మాణ పనులు ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కాళోజీ కళాక్షేత్రం మొత్తం తిరిగి జరుగుతున్న పనులను పరిశీలించి, ఏ ఏ పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగారు.ఏ పనులు ఎప్పటిలోగా పూర్తిచేస్తారో నాకు తెలియజేయాలని,అదనంగా పనివారిని నియమించి షిఫ్ట్ లవారిగా పని చేయించాలని అధికారులను,నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు.మిగిలి ఉన్న పనులపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సీటింగ్ ఏర్పాటు,బాల్కనీ సీటింగు లపై నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచనలు చేశారు. ఈ పనులను ప్రతిరోజు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కుడా పీవో అభిజిత్ రెడ్డి ఈఈ భీమ్ రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకొని రాణించాలి

**-ఎస్సై సతీష్తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**

యువత స్వయం ఉపాధి ఎంచుకొని రానించాలని నర్సింహులపేట ఎస్సై సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్ ను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీపడుతూ ఉద్యోగ అవకాశాలు తోపాటు స్వయం ఉపాధిని ఎంచుకొని రానించినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సోమేశ్వర్ సురా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే మిర్యాలగూడను మొదటి స్థానంలో ఉంచాలి






**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణాన్ని స్వచ్ఛతనంగా, పచ్చదనంగా ఉంచడంలో తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉంచాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మున్సిపాలిటీలోస్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. స్వచ్ఛదనం- పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించి మొక్కలు నాటారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంలో మిర్యాలగూడ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రం లో మొదటి స్థానంలో ఉండేలా ప్రతిఒక్కరం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ యూసఫ్, కౌన్సిలర్స్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, రవి నాయక్, శాగ జలంధర్ రెడ్డి, రామకృష్ణ, కొమ్ము శ్రీనివాస్, మంత్రాల రుణాల్ రెడ్డి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అమృత్ సర్ కు బయలు దేరిన బీసీ సంక్షేమ సంఘం డెలిగేట్స్

**-జెండాను ఊపిన వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

చట్ట సభలలో రిజర్వేషన్ల సాధన పోరాటానికి బయలుదేరిన బీసీ ఉద్యమ వీరులకు వరంగల్ రైల్వే స్టేషన్ లో బీసీ జెండాను ఊపిన బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లను కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ..బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో నిర్వహించ తలపెట్టిన హాలో బీసీ చలో అమృత్ సర్ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం డెలిగేట్స్ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 100 మంది బయలుదేరారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. చట్ట సభలలో రిజర్వేషన్ల సాధనకై కొన్ని దశాబ్దాలుగా ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ కేంద్రంలో ఉండే ప్రభుత్వాలు అగ్రవర్ణాలకు చెందిన వారి గుప్పట్లో ఉన్నందున బీసీలకు అన్యాయం జరుగుతుందని, కేంద్రంలో బీసీ ప్రధాని ఉన్నప్పటికీ అన్ని రంగాలలో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్ల బిల్లు పెట్టనందుకు..జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు బిజెపి పార్టీకి తగిన గుణపాఠం నేర్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టసభలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించి..స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా హాలో బీసీ..చలో అమృత్ సర్ కార్యక్రమానికి బయలుదేరిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పర్కాల సమ్మయ్య గౌడ్, హరి ప్రసాద్, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ నాగరాజు గౌడ్,బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట ఇన్చార్జి ద్యాగల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గూడూరు బాలాజీ, మల్లేశం,కృష్ణ,మధుకర్,నరేష్ తదితరులున్నారు.

# గ్రేటర్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక

**-సమష్టి కృషితో అందరి సమస్యలు తీర్చుతాం**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

సోమవారం హన్మకొండ కిషన్ పుర లోని ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ కార్యాలయం నందు గ్రేటర్ పరిధిలోని ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రేటర్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రేటర్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,గౌరవ సలహాదారులుగా కీర్తి చంద్రమౌళి, ఐలి చంద్రమౌళి,అధ్యక్షులుగా ఏరుకొండ పవన్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పంచగిరి రత్నాకర్, కోశాధికారి గుర్రే కృష్ణ, మహిళ అధ్యక్షురాలుగా వల్లంటి స్వరూప,ఉపాధ్యక్షులుగా రావుల కరుణాకర్,ఉప్పుల దివ్య, కార్యదర్శులుగా కత్తర శాల ప్రశాంత్,బూర రమాదేవి,కార్యవర్గ సభ్యులు చిరంజీవి,కాశెట్టి రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ఏరుకొండ పవన్ మాట్లాడుతూ గత 5 సం.ల నుండి హాస్టల్ సమస్యల పట్ల నీను చేస్తున్న కృషిని గుర్తించి 3వ సారీ నన్ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రేటర్ పరిదిలోని ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ యాజమాన్యం సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.త్వరలో పూర్తి కమిటి వేసి,నూతన కమిటి అందరితో కలసి సమిష్టిగా ప్రతి హాస్టల్ సమస్యల సాధన కోసం కృషి చేస్తానని తెలియజేసారు.

మంగళవారం 06, ఆగష్టు 2024

తరంగాలు
Tharangalu Daily News Paper

## వీరనారి మణుల ఆధ్వర్యంలో నేడు గద్దర్ వర్ధంతి



**తరంగాలు / పాలేరు ఆర్సీ :-**
రూరల్ కేబీఆర్ ఫంక్షన్ హాల్ లో మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి మంగళవారం ఖమ్మం నగరంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో , కిమ్స్ హాస్పిటల్ సమీపంలో గల దగ్గర ఉన్న సమితి జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భుఖ్య ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమ నాయకురాలు భూక్య జ్యోతి నాగమణి ఒక ప్రకటన లో తెలిపారు. గద్దర్ తొలి వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని తమ సంఘం నారీమణుల ఆశయ సాధన సమితి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి , నివాళులర్పించడం, ఆయన గురించి స్మరించడం , కీర్తించడం కాకుండా, ఆయన కోరుకున్న మరో ప్రపంచం వైపు అడుగులు వేయడమే నిజమైన నివాళి అని ఒక ప్రకటనలో తెలియజేశారు

## ముగ్గురు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గొల్నేపల్లి గ్రామానికి చెందిన గంగాపురం దైవదినం ముగ్గురు అన్నదమ్ములపై గత నెల 23వ తేదీన చేసిన ఫిర్యాదులో భాగంగా గ్రామస్తులను నమ్మించి కోటిన్నర డబ్బులు తీసుకుని పరారైన కేసు లో ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేపట్టడంతో నిందితులైన కొర్లపల్లి వెంకటేశ్వర్లు,కొర్లపల్లి ప్రశాంత్,కొర్లపల్లి అనిల్ కుమార్ లపై కేసు నమోదు చేసిరిమాండ్ కు తరలించినట్లు వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ తెలియజేశారు.

## న్యూ శాయంపేటలో స్వచ్ఛదనం పచ్చదనం

**-పాల్గొన్న 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో న్యూ శాయంపేటలోనీ ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించిన అధికారులు ఈ స్వచ్ఛదనం పచ్చదనం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ...స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో డివిజన్ పరిసర ప్రాంతాలు,పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటే మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,బోధవ్యాధి,మెదడు వ్యాపు మొదలగును వ్యాధులను అరికట్టేలా, విధిగా చెట్లు నాటి కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని,వీటన్నిటి గురించి ఇంకా ఎక్కువ అవగాహన పెంచి అందరి ఇళ్లల్లో కూడా దొమ్మల బెడద లేకుండా పూలకుండీలు తదితర పాత్రలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఇక్కడ ఉన్న ఆర్ పి లు అంగన్వాడి టీచర్ మున్సిపల్ మహిళలందరూ కూడా కార్యక్రమం లో ఈ 5 రోజులు ముందుండి మీ ఇంటి చుట్టుపక్కల ఉన్న వాళ్ళందరికీ కూడా ఇది తెలియచేసి వాలంటీర్స్,పిల్లలు,ప్రజలు ముందుకు వచ్చి సహకారం అందిస్తేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది అన్నారు.ఇట్టి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి ఇ రాజ్ కుమార్,వార్డు ఆఫీసర్ లోకనాథం,మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు అంగన్వాడి టీచర్,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన

**-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి**
**-విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కాంగ్రెస్ కు తగిన మూల్యం తప్పదు**
**-నామాల ఆజాద్ పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**-విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం**







**తరంగాలు /ఖమ్మం ప్రతినిధి**
విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కెసిఆర్ ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో అదే గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు హెచ్చరించారు.స్థానిక కాల్వోడ్డు నుండి జూబ్లీ క్లబ్,మయూరి సెంటర్, పాత బస్టాండ్ మీదుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర సిగ్నల్స్ వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పి డి ఎస్ యు ప్రతినిధి బృందం అదనపు కలెక్టర్ మధుసూదన్ కు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జిల్లా జనరల్ యూనివర్సిటీ హామీని జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండి కూడా కనీస ప్రస్తావన తీసుకురాకపోవడం, యూనివర్సిటీ ఏర్పాటు పట్ల చిత్తశుద్ధితో ముందుకు రాకపోవడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి బడ్జెట్లో 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం 7.8శాతం నిధులు మాత్రమే కేటాయించడం దుర్మార్గం అన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయనటువంటి ఫీజు రేయంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి అయిన కనీసం విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. వసతి గృహ విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని గతంలో డిమాండ్ చేసిన డిప్యూటీ సిఎం బట్టి నేడు గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం మెస్, కాస్మోటిక్ చార్జీలను ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ బలోపేతంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పే ప్రభుత్వం నేడు విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస వసతులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థుల సమయానికి అనుగుణంగా, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాల్సినటువంటి ప్రభుత్వం నేడు కనీసం ఆ వైపు చర్యలు తీసుకోకపోగా కనీసం విద్యార్థులందరికి ఉచిత బస్ పాసు అమలు చేయకపోవడం వారి వైఖరికి నిదర్శనం అన్నారు.జూనియర్ డిగ్రీ కళాశాలలో డ్రాప్స్ తగ్గించి నాణ్యమైన బోధన అమలు చేయడంలో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, గత ప్రభుత్వం హామీ ఇచ్చి తప్పుకుంటే కనీసం మీరు ఆ హామీని అమలు చేయకపోవడం సమంజసమేనా? తక్షణమే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాల ద్వారానే, ప్రభుత్వ మెడలు వంచి సమస్యలు పరిష్కరించుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు సతీష్, జిల్లా నాయకులు శేషి, వినయ్, కార్తీక్,నాయకులు ప్రసాద్, వంశీ, గోపి, యశ్వంత్విష్ణు నరేందర్,మమత,సంధ్య, శ్రీలక్ష్మి, భూమికఅనూష తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ


**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
జై గౌడ్ ఉద్యమం ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోల్తి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్ అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు ముందు తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు 11 వ తారీకు జై గౌడ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరుగు జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం కోసం గత మూడు రోజులుగా వివిధ జిల్లాల లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంచేసి వరంగల్ కు విచ్చేసినటువంటి జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులకు స్వాగతం సుస్వాగతం తెలియజేస్తూ ఆగస్టు 11 వ తారీకు ఆదివారం ఉదయం 11 గంటలకు రవీంద్రభారతిలో జరిగే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం కోసం వరంగల్ నుంచి అధిక సంఖ్యలో బయలుదేరి విజయవంతం



చేయవలసిందిగా కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కాకతీయ యూనివర్సిటీ సెకండ్ గేట్ వద్ద ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్,జిల్లా అధ్యక్షులు నకరికంటి మోహన్ గౌడ్,గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగం శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి మోహన్ గౌడ్,గోపాజిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్,బీసీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు గౌడ్,జై గౌడ్ జిల్లా నాయకులు బుర్ర వెంకట నరసయ్య,గిరి కత్తుల సాయిబాబా, బలగాని రవీందర్ గౌడ్,పంజాల జ్ఞానేష్ గౌడ్,చిర్ర రాజేష్ గౌడ్ చిర్రా రమేష్ గౌడ్ జిల్లా యూత్ నాయకులు బొమ్మగాని వెంకటేష్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ విప్లవ్ గౌడ్ హరికృష్ణ రాహుల్ రాజశేఖర్ సురేందర్ అరుణ్ జిల్లా నాయకులు పెద్దలు విద్యార్థులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## మండల యూత్ అధ్యక్ష పదవికి దోమల యాదగిరి నామినేషన్

**తరంగాలు న్యూస్- నర్సింహులపేట**



నర్సింహులపేట మండల టిపిసిసి చేపట్టిన మండల అధ్యక్ష పదవికి దోమల యాదగిరి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ నర్సింహులపేట మండలంలో అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు యువతీ,యువకులు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ మద్దతుఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో సేవలందించాలని తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆశీస్సులు నాపై ఉంచి నాకు నర్సింహులపేట మండల అధ్యక్ష పదవి ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## విషపురుగు కుట్టి విద్యార్థినిలు అస్వస్థత

**-ఎంజీఎంలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలు**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఆదివారం రాత్రి విషపురుగు కాటుకు గురైనారు. వంగర గ్రామానికి చెందిన రామారావు శరణ్య ఆరవ తరగతి, రంగయ్యపల్లి గ్రామానికి చెందిన ఎలబోయిన మౌనిక ఐదవతరగతి చదువుతున్నారు. ఆదివారం రాత్రి 9 గంటలకు స్టడీ అవర్ పూర్తవుగానే బాత్ రూమ్ కు వెళ్లిన క్రమంలో ఇద్దరమ్మాయిలను విషపురుగు పుట్టింది. గమనించిన పాఠశాల నర్స్ పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పిల్లలను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం తరలించి చికిత్స అందిస్తున్నారు. పిల్లలకు ఎలాంటి ప్రాణాపాయం లేదని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు,హాస్టల్ సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. ఇకముందు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విషపురుగులు హాస్టల్లోకి దూరకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని తల్లిదండ్రులు కోరారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**